# పీఎం ఫసల్ బీమా పథకంలో
# రాష్ట్ర ప్రభుత్వం చేరడం గొప్ప పరిణామం

- సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల సరస్వ సర్వత్రా హర్షం
- నామ మాత్రపు రైతుల ప్రీమియం కూడా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే
- బాగుంటుంది అన్నది నా అభిప్రాయం ఈ విషయం
- సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

**హైదరాబాద్,మార్చి9:**
ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వం చేరడం వల్ల రాష్ట్ర రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఇలాంటి గొప్ప నిర్ణయం రాష్ట్ర రైతులకు వరం అని, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొన్న నిర్ణయం పట్ల చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.
అతివృష్టి, అనావృష్టి వల్ల పంటల నష్టం జరిగిన సందర్భంలో పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా నష్టపరిహారం రైతులకు అందే వీలు కలుగుతుందని చిన్నారెడ్డి అన్నారు.2020 సంవత్సరం నుంచి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రైతుల కనీస ప్రీమియం కూడా కట్టకుండా రైతులకు తీరని అన్యాయం చేసిందని, పీఎం ఫసల్ బీమా యోజన నుంచి గత ప్రభుత్వం వైదొలిగిందని చిన్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రైతులు అందించే పంటల నష్టపరిహారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు భరిస్తాయని, నామమాత్రంగా మాత్రమే రైతుల నుంచి ప్రీమియం తీసుకుంటారని చిన్నారెడ్డి వివరించారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2020 సంవత్సరం నుంచి రాష్ట్ర రైతులకు చేసిన తీరని అన్యాయం గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఎం ఫసల్ బీమా యోజన పథకంలో చేరడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ రైతులను ఆదుకునే చర్యలు చేపట్టారని, ఇది గొప్ప విషయమని చిన్నారెడ్డి పేర్కొన్నారు.అయితే రైతులు చెల్లించే నామమాత్రపు ప్రీమియంను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తే బాగుంటుందని తాను అభిప్రాయ పడుతున్నానని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.

# ఉప్పల్ నల్లచెరువు సీవేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి






**తెలంగాణ వీణ /ఉప్పల్**
ఉప్పల్ నియోజకవర్గం లోని ఈ ప్రాంత సమస్యలన్నింటిపై నాకు సంపూర్ణ అవగాహన ఉంది. హైదరాబాద్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముందడుగు పడింది కాంగ్రెస్ హయాంలోనే ఎన్నికలప్పుడే రాజకీయాలు... ఆ తరువాత అభివృద్ధిపైనే మా దృష్టి.
అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. వచ్చే 25 ఏళ్లలో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లనున్నాంవేగంగా సమస్యలు పరిష్కరించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాం.చెరువులు, ప్రభుత్వ స్థలాల కబ్జా విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు.దీనిపై సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నా..ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది.

# హెచ్ బీ కాలనీ ఫేజ్ -2 లో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





**తెలంగాణ వీణ / ఉప్పల్**
శనివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల హెచ్ బీ కాలనీ ఫేజ్ -2 లో విఘ్నేశ్వర దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఈశ్వర్ నాయుడు, ఉపాధ్యక్షులు రాజాచారి, సెక్రటరీ రమేష్, కోశాధికారి శివాజీ, జలగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ పండుగా ఏర్పాట్లకోరకు ముస్లిం మతపెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

**తెలంగాణ వీణ / ఉప్పల్** శనివారం సైనిక్ పూరి ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం లో ముస్లిమ్ మతపెద్దలు తో కలిసి రంజాన్ పండుగా ఏర్పాట్లగురించి ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు అలాగే జిహెచ్ఎంసీ సంబందిత ఆధికారులు జలమండలి ,శానిటేషన్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో వేంటనే మాట్లాడి రంజాన్ పండుగా ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చేయలని, సంబందిత అధికారులను అదేశించారు ఈ కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ ఇంచార్జ్ ఎం కె బద్రుద్దీన్ , అలీమ్ ,ఎండీ రహీమ్ , షరీఫ్ ,ఇమ్రోజ్ ఖాన్ ,ఎండీ రఫీక్ , నయీమ్ ,గౌష్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు,

## కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు టికెట్ ను చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇవ్వాలి

- ఓయుజెసి నేత నరేందర్ పవార్



**తెలంగాణ వీణ/ఓయూ:** కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ టికెట్ ను పీసీసీ ఉపాధ్యక్షులు,యువ నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేటాయించాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఓయూ జేఏసీ నేత నరేందర్ పవార్ పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది.నరేందర్ పవర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పార్టీ బలోపేతానికై అహర్నిశలు కృషిచేసిన నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి ఆయన చేసిన కృషికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరియు పిసిసి అధ్యక్షులు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి భువనగిరి పార్లమెంటు స్థానాన్ని కేటాయిస్తే 3 లక్షల మెజార్టీ కోసం ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ తరఫున ఏడు నియోజకవర్గాల్లో కష్టపడి గెలుపుకై కృషి చేస్తామని తెలిపారు. ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కిరణ్ కుమార్ రెడ్డి ఎల్లప్పుడూ కష్టపడుతూ పార్లమెంట్ పరిధిలో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేశారని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ యువతకు అవకాశం ఇస్తూ రాబోయే రోజుల్లో యువ నాయకులకు పెద్దపీట వేయాలని నరేందర్ పవర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి నాయకులు ప్రేమ్ సింగ్, సతీష్, ప్రవీణ్ శ్యామ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులను ఉక్కు పాదంతో తొక్కి వేయాలని అధికారులను ఆదేశించిన సీఎం



**తెలంగాణ వీణ / ఉప్పల్** ఉప్పల్ ప్రాంతంలో చెరువులు కబ్జాలకు గురవడం మాత్రమే కాకుండా అనేక చెరువుల్లో గుర్రపు డెక్క సమస్య ఉందని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ సమస్యలను ఎమ్మెల్యే దగ్గరి నుంచి రాత పూర్వకంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు.

## ఆటలపోటీల్లో నెంబర్ వన్ గా నిలిచిన భాష్యం ఇసీఐఎల్ బ్రాంచ్









**తెలంగాణవీణ ,కాప్రా:** ఇంట్రా స్కూల్ స్పోర్ట్ లో భాగంగా శనివారం నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో భాష్యం ఇ.సి.ఐ.ఎల్, మహేష్ నగర్ బ్రాంచ్ అత్యధిక బహుమతులు అందుకుంది. ఇతర శాఖల కంటే మహేష్ నగర్ భాష్యం నెంబర్ వన్ గా నిలించింది. ఈ మేరకు ఇసీఐఎల్ బ్రాంచ్ ప్రిన్సిపల్ దివ్య వర్తి ట్రోఫీని అందుకున్నారు.ఈ విధంగా ఆటలు శారీరక వ్యాయామానికే కాకుండా మానసిక ఉల్లసానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలుస్తోంది. ఈ ఆటలతో పాటు, అనేక కార్యక్రమాలను కూడా స్కల్లో నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ప్రతిభకు బాటగా నిలిచినది ఇ.సి.ఐ.ఎల్ భాష్యం పాఠశాల, దీనికి తల్లి దండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోనల్ ఇన్ చార్జి మార్కండేయులు, పానల్ హెడ్ రాజ్యలక్ష్మి గారు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

